మహిళల ఆలోచనల్లో మార్పు రావాలి

మంత్రి దామోదర రాజనర్సింహ

మహిళా సమాఖ్య దుకాణ సముదాయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 3 : మహిళల ఆలోచనల్లో మార్పు రావాలని, కేవలం కొన్ని రంగాలకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించాలని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దుకాణ సముదాయాన్ని ప్రారంభించారు. మహిళా శక్తి పథకంలో భాగంగా రాష్ట్రంలోని మొదటి మహిళా పెట్రోల్ పంపును మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్‌రెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతిలతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడాకె, పట్టణ పురపాలక శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికీ మంచినీరు సరఫరా చేయాలనే సంకల్పంతో రూ.44 కోట్లతో అమృత్ జల పథకం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ దుకాణ సముదాయం, పెట్రోల్ బంక్ ఏర్పాటు ద్వారా మహిళల కల సాకారం అయిందన్నారు. టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, డీఆర్డీవో జ్యోతి, ఆర్డీవో రవీందర్‌రెడ్డి, ఇండియన్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి రామ్ ఇప్పిలి, మహిళా సమాఖ్య నాయకురాలు పాల్గొన్నారు.

తగ్గని చలి తీవ్రత.. వణుకుతున్న ప్రజలు

చలి మంటలు కాచుకొంటున్న ప్రజలు

జహీరాబాద్, జనవరి 3 : జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో చలి తీవ్రత పెరిగిపోతుండడంతో ప్రజలు వణికిపోతున్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్‌లో 6.9, ఆల్గోల్‌లో 7.6, న్యాల్‌కల్‌లో 7.7, ఝరాసంగం, మల్చేల్మాలో 9. 2, కోహీర్‌లోని దిబ్బలో 9.6, మొగుడంపల్లిలో 10.6, జహీరాబాద్‌లో 12.0 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోనే కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైన వాటిలో కోహీర్ మూడో స్థానంలో, అల్గోల్ ఎనిమిద స్థానంలో, న్యాల్‌కల్ తొమ్మిద స్థానంలో నిలిచాయి. దీంతో ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఉదయం 10 గంటల వరకు చలి తీవ్రత తగ్గడం లేదు. సాయంత్రం ఐదు గంటలకు చలి తీవ్రత ప్రారంభం కావడంతో ఇంటి నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో చలిమంటలు కాచుకుంటున్నారు. దీంతో వృద్ధులు, చిన్నారులు, రోగు లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మ్యానిఫెస్టో హామీలను అమలు చేయాలి

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 3 : కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. శుక్రవారం సంగారెడ్డిలో తమ సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతిపత్రం అం దజేశారు. ఈ సందర్భంగా అతిథి అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు నరహరి మాట్లాడుతూ రాష్ట్రంలోని 132 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 1940 మంది అతిథి అధ్యాపకులు పని చేస్తున్నారని, వారికి ఏటా డెమో, ఇంటర్వ్యూ నిర్వహించడం సరికాదన్నారు. సంఘం నాయకులు దేవేందర్, శ్రీనివాస్, శివ శంకర్, రమేశ్, నరేశ్, సుజాత, నందిని, ప్రత్యూష, సాయివాణి తదితరులు ఉన్నారు.

షరతులు లేకుండా రైతు భరోసా ఇవ్వాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, జనవరి 3 : రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేయడానికే రైతు భరోసాపై దరఖాస్తులు ఇవ్వాలని కాంగ్రెస్ సర్కారు కుట్రలు చేస్తున్నదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ఆయన కార్యాలయంలో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కారు వచ్చి ఏడాది గడిచినా రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా రకరకాలుగా అభ్యంతరాలు చెప్పడం సరైనది కాదన్నారు. ఎన్నికల సమయంలో రైతులే రాజులని వారికి మూడు విడతల రైతు భరోసా ఇస్తామని తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే షరతులు విధించడంపై రైతులు నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించిన పారిశుధ్య కార్మికులు

జహీరాబాద్, జనవరి 3 : పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నేతలు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జహీరాబాద్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు చాలీచాలని వేతనాలను కూడా సకాలంలో చెల్లించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పంచాయతీలకు అరకొరగా, విడుదల చేస్తున్న నిధులను సంబంధిత అధికారులు ఇతర పనులకు వినియోగించుకుంటున్నారన్నారు. రెండు నుంచి ఐదు నెలలకు సంబంధించిన వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు కుటుంబాలను పోషించుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకుని పారిశుధ్య కార్మికులకు వేతనాలను చెల్లించాలని, లేని పక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో రాంరెడ్డికి వినతి ప త్రాన్ని అందజేశారు. సీఐటీయూ జిల్లా సహా య కార్యదర్శి మహిపాల్, పంచాయతీ పారిశుధ్య కార్మికుల సంఘం డివిజన్ అధ్యక్షుడు సత్తయ్య, వివిధ మండలాలకు చెందిన కార్మికుల సంఘం అధ్యక్షుడు కిష్టయ్య, రాజు, రాబర్ట్, రాములు, కమలమ్మ, సత్య మ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద ఘటనను పరిశీలించిన అదనపు ఎస్పీ

ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న అదనపు ఎస్పీ సంజీవరావు

గుమ్మడిదల, జనవరి 3 : మండలంలోని నల్లవల్లి అటవీప్రాంతంలో జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో నలుగురు మృతి చెందారు.. పలువురికి తీవ్రగాయాలు కావడంతో విషయం తెలుసుకున్న అదనపు ఎస్పీ సంజీవరావు, పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి సీఐ నయిముద్దీన్‌తో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాలను నర్సాపూర్ సర్కారు దవాఖానకు తరలించారు. మృతదేహాలను పరిశీలించినట్లు సీఐ తెలిపారు.

క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేత

అందోల్, జనవరి 3 : విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను ఆలోచన శక్తిని పెంపొందించేందుకు క్విజ్ పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయని మున్సిపల్ కమిషనర్ తిరుపతి అన్నారు. శుక్రవారం జోగిపేట నెహ్రూ మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రమేశ్ ఆధ్యక్షతన డివిజన్ స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

జహీరాబాద్ : మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హద్నూర్ జడ్పీ పాఠశాల హెచ్ఎం అమృత్

సదాశివపేట : నిజాంపూర్(కే) ప్రాథమిక పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సిబ్బంది

సంగారెడ్డి కలెక్టరేట్ : సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్ : తారా ప్రభుత్వ కళాశాల వేడుకల్లో పాల్గొన్న మహిళా అధ్యాపకులు



రామచంద్రాపురం: తెల్లాపూర్ మున్సిపల్‌లో సావిత్రిబాయి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ సంగారెడ్డి, సిబ్బంది

బొల్లారం: జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మహిళా అధ్యాపకులను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ కృష్ణకుమార్

అందోల్: జోగిపేటలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ట్రాన్స్‌కో ఉద్యోగులు, యూనియన్ నాయకులు

సావిత్రిబాయిపూలేకి నివాళి

నారాయణఖేడ్: హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధు లు, అధికారులు, సావిత్రిబాయిపూలే విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళల హక్కుల కోసం, కుల వివక్ష విముక్తి కోసం ఆమె అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు.

- సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, జనవరి 3

సంగారెడ్డి కలెక్టరేట్ : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వేడుకల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణా భాయి తదితరులు

కోహీర్: దిగ్వాల్ జడ్పీ ఉన్నత పాఠశాల్లో నివాళులర్పిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

పటాన్‌చెరు : ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేస్తున్న జీసీ రాజ్యాధికార సమితి నాయకులు

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి

క్యాలెండర్‌ని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్వీ సర్కిల్ అధ్యక్షుడు క్రాంతి

రామచంద్రాపురం, జనవరి 3 : పటాన్‌చెరు సర్కిల్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు క్రాంతి వాలిశెట్టి తయారు చేయించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ని శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. బీఆర్ఎస్వీ సర్కిల్ అధ్యక్షుడు క్రాంతి బీఆర్ఎస్ లీగల్‌సెల్ సభ్యులతో కలిసి మాజీ మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ లీగల్‌సెల్ సభ్యులు కల్యాణ్‌రావు, వేణుగోపాల్, భాస్కర్‌గౌడ్, రాము, గౌతమ్, వేణు, సదానందం, హరీశ్ ఉన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

టీపీటీఎఫ్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో వెంకటేశ్వర్లు

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 3 : తెలంగాణ ప్రోగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ ఆవరణలో డీఈవో వెంకటేశ్వర్లు నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమశేఖర్, అనుముల రాంచందర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా సెక్టోరల్ అధికారి వెంకటేశం, కార్యాలయం అదనపు డైరెక్టర్ శంకర్, టీపీటీఎఫ్ నాయకులు లక్ష్మయ్య యాదవ్, సంజీవయ్య, రాజారెడ్డి, భాస్కర్, నాసర్ పటేల్, విజయ్ భాస్కర్, ప్రశాంతి, మల్లిఖార్జున్, శ్రీనివాసచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

చౌటకూర్, జనవరి 3 : రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో 1400లకుపైగా పని చేస్తు న్న అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఉద్యోగ భద్రత కల్పించే వరకు పోరాటం చేస్తామని యూసీసీ కమిటీ అధ్యక్షుడు సాయిచందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం యూనివర్సిటీ ఎదుట ఫ్లకార్డులు ధరించి నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 యూనివర్సిటీలకు బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు.

అక్రమ కట్టడాల కూల్చివేత

అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శేట్టి కుంట నిర్మాణాలు కూల్చివేసిన మున్సిపల్ అధికారులు

అమీన్‌పూర్ జనవరి 3 : అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శెట్టికుంట సర్వే నంబర్ 947/3లో నిర్మించినటువంటి అక్రమ నిర్మాణాలను శుక్రవారం అమీన్‌పూర్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా జ్యోతి రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినా కూల్చివేతలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా చెరువు కుంట ప్రాంతాల్లో నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని తెలిపారు.



వట్‌పల్లి : కేరూర్‌లో సావిత్ర భాయి చిత్ర పటానికి పులామాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

రేజింతల్‌లో భక్తుల పూజలు

ఉత్సవాల్లో పాల్గొన్న కర్ణాటక ఆటవీశాఖ మంత్రి, బీదర్ ఎంపీలు

స్వామివారిని దర్శించుకుంటున్న కర్ణాటక ఆటవీశాఖ మంత్రి ఈశ్వర్ కంద్రే దంపతులు

జహీరాబాద్, జనవరి 3 : స్వయంభూగా వెలిసిన సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలోని రేజింతల్ సిద్ధివినాయక స్వామి 225వ జయంతోత్సవాలకు భక్త జనం పోటెత్తింది. కంచికమకోటి పీఠం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్వామివారి జయంతి సందర్భంగా విశేష ఫలపంచామృత అభిషేకం, హారతి తదితర పూజలను అర్చకులు వైభవంగా నిర్వహించారు. కర్ణాటక ఆటవీశాఖ మంత్రి ఈశ్వర్ కంద్రే, బీదర్ ఎంపీ సాగర్ కంద్రే, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి, జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, న్యాల్‌కల్ పీఏసీఎస్ చైర్మన్ సిద్ధిలింగయ్యస్వామి తదితరులు ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఆలయంలో సిద్ధివినాయక స్వామివారికి ప్రత్యేక పూజలను చేసి దర్శించుకున్నారు. సిద్ధివినాయక స్వామివారి జయంతోత్సవాల్లో భాగం గా శనివారం కల్యాణోత్సవం, మహామంగళ హారతి కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు అశోక్ రేజింతల్, ప్రధాన కార్యదర్శి అల్లాడి నర్సిములు, ఉపాధ్యక్షులు నీల రాజేశ్వర్, ఉల్లిగడ్డ బస్వరాజ్, సంయుక్త కార్యదర్శులుగా చిద్రి లక్ష్మణ్, కల్లచంద్రశేఖర్, కోశాధికారిగా డిగంబర్ పోలా, కార్యనిర్వహకులు కోబ్బజీ రవికుమార్, స భ్యులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్‌ను పరిశీలించిన జర్మనీ బృందం

విద్యార్థులు కుట్టిన బట్టలను పరిశీలిస్తున్న జర్మనీ దేశస్తులు

పటాన్‌చెరు, జనవరి 3 : రుద్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జర్మనీ బృందం పరిశీలించింది. రెండేండ్ల కింద జర్మనీ బృందం పటాన్‌చెరు మండలం రుద్రారం జడ్పీ పాఠశాలకు వచ్చింది. రోజ్ ఫౌండేషన్ ప్రతినిధి వైవీ రావు, పాఠశాల హెడ్మాస్టర్ సుజాతను జర్మనీ బృందానికి స్వాగతం పలికారు. రెండేండ్ల కింద ఈ జర్మనీ దేశస్తులు ఈ పాఠశాలకు కంప్యూటర్లు, కుట్టుమిషన్లను అందజేశారు. కంప్యూటర్ శిక్షణ, విద్యార్థినులకు కుట్టు శిక్షణ ఎలా ఉందో పరిశీలించేందుకు వచ్చారు. స్కూల్‌లో విద్యార్థులు కుట్టిన బ్లౌజులు, దుస్తులను చూపించారు. ఈ సందర్భంగా జర్మనీ బృందం విద్యార్థులకు ఒక అల్మారాను బహూకరించారు.

రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడిగా జైపాల్‌రెడ్డి

జహీరాబాద్, జనవరి 3 : తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జహీరాబాద్ డివిజన్ అధ్యక్షుడిగా జైపాల్‌రెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం సాయంత్రం జ హీరాబాద్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జహీరాబాద్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జహీరాబాద్ డివిజన్ అధ్యక్షుడిగా జైపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా శ్యాంరావు, బీరప్ప, ప్రధాన కార్యదర్శిగా శివకుమా ర్, అసోసియేట్ అధ్యక్షుడిగా రాంచందర్, రుక్మోద్దీన్, జాయింట్ సెక్రటరీగా విజయలక్ష్మి తదితరులు ఎన్నికయ్యారు.

మహిళా ఉపాధ్యాయుల తీర్మానం

చేర్యాలలో బాలబాలికల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని తీర్మానించిన ఉపాధ్యాయులు

చేర్యాల, జనవరి 3: సావిత్రీబాయి పూ లే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడంతో మండలంలోని వివిధ సర్కారు బడుల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు పట్టణంలోని ఎమ్మార్సీ భవనం ఎదుట సంబురాలు జరుపుకొన్నారు. నేటి బాలబాలికల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని సమూహికంగా తీర్మానం చేశారు.

మాజీ మంత్రి హరీశ్‌రావుకు శుభాకాంక్షలు



మాజీ మంత్రి హరీశ్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, జనవరి 3 : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుకు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే హైదరాబాద్‌లో మాజీ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రాజు, నర్సింహులు, సంగారెడ్డి తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

కోహీర్, జనవరి 3: ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మండలంలోని దిగ్వాల్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో టీపీటీఎఫ్ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పెండింగ్ డీఏలు, పీఆర్సీ, తదితర అంశాలను వెంటనే పరిష్కరించాలన్నారు. మండల అధ్యక్షుడిగా జీన్‌రాజ్, ప్రధాన కార్యదర్శిగా సురేశ్, ఉపాధ్యక్షుడిగా వసంత్‌రాజ్, అశోక్‌కుమార్ ఎన్నుకున్నారు.

రాచన్నస్వామి హుండీ లెక్కింపు

కోహీర్, జనవరి 3 : మండలంలోని బడంపేట రాచన్నస్వామి దేవాలయ హుండీని దేవాదాయ శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శివరాజు ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. భక్తులు స్వామివారికి నగదును లెక్కించగా, రూ.6.62లక్షల ఆదాయం దేవాలయానికి సమకూరిందని ఆలయ ఈవో శివరుద్రప్ప వెల్లడించారు. కార్యక్రమంలో జగదీశ్వర్‌స్వామి, శివానంద్, దయానంద్, రాచన్న, శ్రీపాల్, తదితరులున్నారు.

తండాలో కార్డన్ సెర్చ్

మాట్లాడుతున్న డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

ఝరాసంగం, జనవరి 3 : ఝరాసంగం మండల పరిధిలోని చిలేపల్లి తండాలో ఉన్నాత అధికారుల ఆదేశాల మేరకు జహీరాబాద్ డీఎస్పీ రామ్మోన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం 5 గంటలకు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సుమారు 50 ద్విచక్ర వాహనాలను తనిఖీ నిర్వహించారు. సరియైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణ కోసమే ఈ కార్డన్ సెర్చ్ నిర్వహించామన్నారు. ఎవరైనా గంజాయి సాగు చేసిన, దానిని రవాణా చేయడం చేస్తే కఠిన చర్యలతో పాటు కేసులు పెడతామని హెచ్చరించారు. కార్డన్ సెర్చ్‌లో జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంతు, ఎస్సైలు నరేశ్, రాజేందర్ రెడ్డి, నారాయణ, రాజశేఖర్, ప్రసాద్‌రావు, ఏఎస్సైలు గంగయ్య, మల్లేశం, వంద మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి



జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం,జనవరి 3 : భారతీ నగర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డిని కోరారు. శుక్రవారం జోనల్ కార్యాలయంలో జడ్సీని మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్‌లో ఉన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ తెలిపారు.